దగ్గర్లో వున్న గుళ్లో గంటల గణగణలు—ఎదురింటి రేడియోలోంచి దిక్కుల్ని చీల్చే స్త్రీ సంగీతాలాపన—పక్కింటి సుపలమ్మ శాపనార్థాలు (ఆమె మీద కక్షకట్టి ఎవరో చిన్న గుడ్డముక్క దారిలో పడేసి మడి చెడగొట్టినందుకు) ఇటుపక్కింటి ఇల్లాలుకు పనిమనిషికి మధ్య జరుగుతున్న ద్వంద్వయుద్ధంతాలూకు మధుర స్వరాలు—ఇవన్నీ నలువైపులనుండి బయలుదేరి ఒక్కుమ్మడిగా రజని చెవులమీద దండెత్తి, విశ్వప్రయత్నంమీద విజయం సాధించాయంటే ఆమె ఎంతటి ప్రగాఢ సుషుప్తిలో మునిగి వుందో మీరే వూహించుకోండి. కళ్ళు తెరవగానే, ఎవాడో ముదిరిన ఉదయసూర్యకిరణాలు చురుక్కున పొడిచాయి. తుళ్ళిపడిలేచి అలారం గడియారంవంక చూసే సరికి ఏడున్నరైంది. ఛీ!...మొద్దులా నిద్రపోయిందన్నమాట తను. ప్రతి రోజూ అమ్మతోబాటు తనూ మేలుకునేది. దీనికంతకూ మూలకారణం అక్కయ్యే! నిన్న రాత్రి రెండుగంటలసేపు వాదించుకున్నా ఒకరి అభిప్రాయం ఒకరు ఒప్పుకోలేదు.

'మరో నాలుగేళ్ళలో మనం చంద్రమండలం చూడబోతున్నాం' అంది మాలతి. రజని ఆశ్చర్యంతో ఛటుక్కున నిటారుగా కూర్చుంది.

'ఏమిటేమిటి? చంద్రుడిదగ్గరకా? మనం? ఎలా?' ఎవరో 'చీమకు చేటంత చెవులున్నాయన్న'ట్టనిపించింది రజనికి.

మాలతి రాకెట్‌గురించి వివరించి, అది విశ్వాంతర యానం ఎలా చేయగలదో సాక్షాత్కరించింది రజని తలఅడ్డంగా వూపింది. 'చంద్రమండలానికి వెళ్ళడమేమిటి నా తలకాయ! అసలు చంద్రుడు ఓ దేవత—నిన్న కథలో నువ్వే చెప్పావు, దేవతల్ని చూడాలంటే విమానంమీద వెళ్లకూడదు. అది సగం దారిలో పడిపోతుంది. రోజూ తపస్సు చేస్తే దేవతలు కనిపిస్తారు' అంది కళ్లు పెద్దవి చేస్తూ రజని. ఏదో పరధ్యానంగా ఆలోచిస్తున్న రజని నాన్న ఈ మాటలువిని చిన్నగా నవ్వితే, మాలతి అట్టహాసంగా 'ఆరి నీ తెలివిమండ' అన్నట్టు నవ్వింది. మాలతి ఆ వుదయం సైన్సు మేష్టారు చెప్పిన చంద్రమండలయాత్రను ఓపిగ్గా వివరించింది. రజని 'ససేమిరా' ఒప్పుకోనంది ఆ పైన ప్రశ్నలూ జవాబులు 'నీకు తలకాయ లేదంటే 'నీకు మెదడు లేదని నిందారోపణలు. ఇలా రాత్రి పన్నెండుదాకా వాళ్ళ నిలిచింది.

'అబ్బ! అర్ధరాత్రిదాకా ఏవిటేగోల? రజనీ! నోరు మూసుకుని పడుకో! నోరెత్తావంటే వీపు చీరేస్తాను! అదరించింది అమ్మ. రజనికి నిజంగా ఏడుపొచ్చింది. అక్కయ్య మాత్రం గర్వంగా విజయసూచకంగా చిరునవ్వు నవ్వింది. వెళ్ళిపడుకుందన్నమాటే కాని కళ్ళుమాత్రం మూతలుపడలేదు పౌర్ణమినాడు రాత్రి పెదవాళ్ళు భోంచేస్తే చంద్రుడికోపం వస్తుందని ఈ అమ్మ చెప్పింది. అతనికి ఇరవైయేడుగురు భార్యలున్నారని ఈ అమ్మే నమ్మించింది. నెలకోసారి అందరితోనూ కలిసి ఆడుకుంటాడని ఈ అమ్మే ఒప్పించింది. అలాంటప్పుడు ఏదో అసంబద్ధంగా మాట్లాడుతూన్న ఆ అక్కయ్యను నాలుగు చివాట్లు వేయకూడదూ? ఊహూ... అదేం లేదు. తనవీపు చీరేస్తుందట—వెనకటికి నృసింహస్వామి ఎవడో రాక్షసుడి కడుపు చీరేసినట్టు. గడియారం విసుక్కుంటూ 'అబ్బ! ఒంటిగంటైంది! ఇంకా



నిద్రపోలేదూ?' అంది... నిద్రలో కూడా కలలు-తనూ, అక్కయ్య గంధమంటగానికి ఏనుగుమీద ఎగిరిపోతుంటే చంద్రుడు శూలంతో పొడవటానికి వచ్చాడు.

'మీ ఇద్దర్లో ఎవర్నో ఒకర్ని పొడిచి చంపేస్తాను - ఎవరు ముందుకు వస్తారో చెప్పండి. లేకపోతే నేనే కళ్ళు మూసుకుని ఎవర్నో ఒకర్ని...'

'అమ్మో! అక్కయ్యపోతే నేను వుండలేను నన్నే ఎందుకో' అంది రజని. తరువాత అంతా చీకటి-కల కరిగిపోయింది. రజని మేలుకుని చూస్తే అక్కయ్య తన పక్కనే హాయిగా నిద్రపోతోంది......రజని లేచి కృష్ణుడి పటానికి నమస్కరించింది. తల్లిదండ్రులు నేర్పిన అలవాట్లలో అదొకటి. ఆ రోజూ ఎలాంటి చిక్కులోనూ చిక్కుకోకుండా సురక్షితంగా గడవాలన్న ఆకాంక్ష.

రజని గబగబ మేడ దిగి వచ్చింది. తను మొండిగా వాదించినందుకు అక్కయ్య ఎంతో బాధపడి వుంటుంది. ఆమె వాదన సరైందని ఒప్పేసుకోవాలి, ఆమెకెప్పుడూ ఎదురు చెప్పకూడదు. ఆ తరువాత నిన్నటికలను వివరించి చంద్రుడి దగ్గర శూలం వుంటుందో లేదో కనుక్కోవాలి. అక్కయ్య ఎదురుపడింది. అప్పుడే స్నానం చేసినది మాళీపిల్లలా జుట్టు చివర చిన్న ముడివేసింది. కళ్ళల్లో చిలిపి చిరునవ్వులపొంగులు - తలనిండా రకరకాలపూలు - రజని ముక్కుమీద వేలేసుకుంది.

'అక్కయ్యా! ఇవేళ పిడుగుల్తో వర్షం కురవక మానదు.' అంది.

'శీతకాలంలో వర్షం కురవట మేమిటి! అయినా వాతావరణ పరిశోధకులకు తెలియని ఈ గొప్ప సంగతి మందమతివైన నీకెలా తెలిసింది చెప్మా?' అంటూ చెవి చిన్నగా మెలేసింది అక్కయ్య.

'పొద్దున్నే ఈబోణీ ఏమిటి కాని. ముందు సంగతి విను. నువ్వు ఏడు గంటలదాకా నిద్రలో వుంటావు అలాంటిది నాకంటె ముందుగా లేచావు ఈ చలికాలంలో లక్షవరహాలిచ్చినా నువ్వు స్నానం చెయ్యవు. లెక్కల్లో గుండుసున్నా వస్తూంటుంది కనక ఒక్క క్షణంకూడా వూరుకోక పలకమీద ఏవో చేస్తూనే వుంటావు...'

'ఒసే రజనీ! నీకింకా తెలియదుగా మోలు! ఇవేళ బావొస్తున్నాడే!' అంది అమ్మ వంటింట్లోంచి. అక్కయ్య చిరునవ్వుతో గదంతా నింపేసి కదలిపోయింది. రజని ఆశ్చర్యపోతూ అమ్మ దగ్గరకు పరుగెత్తింది.

'అమ్మా! ఎవరే ఆ బావ? మంచివాడేనా?' అంది అమాయకంగా.

'నీకు జ్ఞాపకం వుండదు. అప్పటికి నీకు ఏడాదిన్నర. సత్యంబావ మనింట్లోనే వుండేవాడు. అక్కయ్యకుబాగా తెలుసు. నువ్వంటే ఎంతో ఇష్టం అతనికి. ఎత్తుకుని తిరిగేవాడు. చూస్తావుగా!'


రజనికి సమాధానం తృప్తి కలిగించలేదు. ఏవో వూహాగానాలు చేస్తూ పళ్ళపొడి తీసుకుని దొడ్లోకి పోయింది

'అక్కయ్యకు బాగా తెలుసు' అన్న అమ్మ మాటలు మాలతి చెవుల్లో మళ్ళీ వినిపించాయి. అప్పటికి తనకు ఎనిమిదేళ్ళు. బావ ఎర్రగా, సన్నంగా వుండేవాడు. తనకంటె ఏడేళ్ళు పెద్ద-చిత్రంగా కబురు చెప్పేవాడు. నవ్వుతుంటే వెలుతురు భరించలేనివాడిలా కళ్ళు చిట్లించేవాడు. అందంలో వుండే ప్రాముఖ్యతను గురించే వయసు, తర్కజ్ఞానం మాలతికి ఆనాడు లేవు కనక, ఈనాడు నెమరు వేసుకుంటోంది. తనకు తెలియకుండా జడచివర రాళ్ళు, కర్రముక్కలు కట్టడం- మొట్టికాయలు మొట్టడం- పుస్తకాలు దాచేసి ఏడిపించటం - అతని లీలల్లో ఇవికొన్ని. ఇవన్నీ ఇద్దర్నీ సాన్నిహిత్యంలోకి తీసుకువచ్చాయి. ఒనాడు సత్యం డాక్టరుగారింట్లోంచి దొంగతనంగా పువ్వులు కోసుకొచ్చి దండకట్టి మాలతి మెళ్ళో వేసి 'నువ్వు నా పెళ్ళానివి' అన్నాడు. అందులో ఏదో పొరపాటు వుందని మాత్రం ఆమెకు తెలుసు. చిన్నగా వెళ్ళి అమ్మతో ఫిర్యాదు చేసింది.

'హారిపిడుగు! ఉండు! వాళ్ళమ్మతో చెప్తాను.' అంది అమ్మ. మాలతి స్కూలు ఫైనలు పూర్తిచేయగానే ఇద్దరికీ పెళ్ళి చేసేయాలని ఇరుపక్షాల వారూ ఒడంబడిక చేసుకున్నారు. తరువాత రెండు నెలలకు రెండు కుటుంబాలమధ్య కలహాలు తలెత్తాయి. క్రమంగా సత్యం మాలతి ఇంటికి రావటం మానుకున్నాడు. మరో రెండు నెలలకు అమ్మ, నాన్నతో సత్యం మరోవూరు వెళ్ళిపోయాడు.

ఆ తరువాత ఇనే

ఆర్. యం. చిదంబరం



అందరికీ
ఒక్కటే....






COSMICA
TALCUM POWDER

కాస్మికా
టాల్కమ్ పౌడరు

కుటుంబాని కంతకూ మంచిదైన
కాస్మికా టాల్కమ్ పౌడరునే యిక
మీరు ఎల్లప్పుడూ వాడండి. అతి
కోమలమైన చర్మానికికూడా ఎంతో
ప్రియమైనది 'కాస్మికా' ఛాయను
ప్రకాశవంతంగా చేస్తుంది. అంతేకాక
ఉదయకాలపు స్వచ్ఛతను సాయం
కాలంవరకు అలాగే ఉంచుతుంది.
కాస్మికా-చర్మసౌందర్యానికి ఒక కానుక

| |
|---|
| 3 సైజులలో<br>లభించును.<br>పెద్దది<br>చిన్నది<br>అనేక వాసనలలో<br>స్నోవైట్ &<br>పింక్ |

కాస్మికా కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-1.
ఆంధ్ర రాష్ట్రమునకు డిస్ట్రిబ్యూటర్లు: M/s. స్వతంత్ర ఏజెన్సీస్, విజయవాడ-2.



మనోహరమైన
మల్లెపూవుల సువాసన
ఆనందించుటకు
పాల్-తోరా పర్ఫ్యూమ్
&
పాల్ తోరా హెయిరాయిల్
వాడండి.
అన్నిచోట్ల మీకు లభించును.
దిమోహిని ఏజెన్సీస్
పర్ఫ్యూమర్స్
జకారియా బిల్డింగ్,
యూజ్ జిద్ బందర్ రోడ్, బొంబాయి-3

ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయగోరుచున్నారు.

# సత్యంలో సత్యోదయం

రావటం! మాలతి స్కూలు ఫైనల్లో వుంది కూడా!

దొడ్లో ముఖం కడుక్కుంటున్న రజని కళ్లు అటూ యిటూ కదిలాయి. రంగురంగుల పువ్వుల్తో కలకలలాడుతూ వుండాల్సిన తోటంతా బోడిగావుంది. రజని కోపంతో తల నిలువునా ఆడించింది. అక్క స్వాతంత్ర్యంతో సంప్రదించకుండా పువ్వులన్నీ కోసేసి తల్లో తురుముకుంది. 'ఇప్పుడు పెద్దదైంది. అన్ని పువ్వులు దాని తల్లో ఎక్కణ్ణుంచీ వచ్చాయని ఆశ్చర్యపోయాను.' అనుకుంది. దూరంగా ఆకులచాటున దాక్కున్న రెండు పువ్వులుమాత్రం మాలతి దృష్టినుండి తప్పించుకున్నాయి. కాని రజని చూసింది. లోపలికి పరుగెత్తింది.

'ఈ రెండు పువ్వులూ వదిలేశారేమండి రాణిగారు? ఇవికూడా తీసుకుని అలంకరించుకోండి-మరీ బాగుంటారు' అంది వ్యంగ్యంతో. కాని రజని కోపాగ్ని కొంకరపువ్వొత్తిలో నిప్పురవ్వలాంటిది. మాలతి నిర్లక్ష్యంగా నవ్వింది. ఆ వేళ క్లాసులో చిన్న పోటీ వుంది. శుభ్రంగా, మంచిబట్టలు వేసుకుని, నవ్వుమొహంతో ఆ వేళ ఎవరు వస్తే వాళ్లకు ఏదైనా బహుమతి యిస్తానని కొసుటీచరు ప్రకటించింది. ఇప్పుడెలా? తతిమా అమ్మాయిలందరూ తలనిండా పూలు పెట్టుకు వస్తారు-రజని సంగతిసందర్భాలు వివరించింది. ఏనాడూ లేనిది మాలతి ఆమె కోరికను నిరాకరించింది.

'దానికేం? నిటుగా రావాలన్నారు, అంతేగా! మంచిపరికిణీ కట్టుకుని, జాకెట్టు తొడుక్కుని వెళ్లు-ఆ బహుమతి నిన్ను వెదుక్కుంటూ వస్తుంది.'

'ఔరా! ఎంతగా మారిపోయింది ఈ అక్కయ్య? ఇదంతా ఆ బావను చూటానికి ముందు - ఇక చూసిన తరువాత ప్రపంచం తల్లక్రిందులౌతుంది గామోలు!' అని పళ్లు పటపట కొరికింది రజని - తరువాత నెప్పెట్టి ఆ ప్రయత్నం మానుకుంది.

నాన్నగారు ఆఫీసుకు వెళ్ళిపోయారు.

గడియారం తొమ్మిది కొట్టింది.

రజని స్కూలుకు రెడీగా వుంది. మాలతి మాత్రం 'స్కూలు' అనేది వుందని మరచి అటూ యిటూ తిరుగుతోంది. సరే! అనుకున్నట్లు వీధిలో టాక్సీ ఆగింది. అందులోంచి బావ దిగాడు.

'ఇతనేనా నీ ముద్దులబావ?' అనడుగుదామని రజని వెనక్కు తిరిగింది. ఏదీ? అక్కయ్యేది? నిమిషంక్రితం కూడా యిక్కడే వుంది? పెట్టె - బెడ్డింగు - లెదర్ కేస్ - బాగ్ - ఫ్లాస్కు - అన్నీ అరుగుమీదికి - ఆ తరువాత అమ్మ ఆజ్ఞ ననుసరించి హాల్లోకి చేరు

ఉన్నాయి.

'ఏం నాయనా!...జ్ఞాపకం వున్నామా?' అని స్వాగతం పలికింది అమ్మ.

'ఆ... జ్ఞాపకం లేకపోతే ఎందుకు వస్తాడు! ఈ అమ్మకు ఎవరితో ఎలా మాట్లాడాలో తెలియదు. అంతకంటె తన్ను చూపించి 'ఈ అమ్మాయెవరో తెలుసా?' అనడిగితే బాగుండేది!' అనుకుంది రజని.

'అదేమిటి! అలాగంటావ్!...మిమ్మల్ని మర్చిపోవటమంటూ వుంటేగా జ్ఞాపకం వుంచుకోటానికి?.. ఇంతకూ జరిగిందేదో జరిగిపోయింది. నాన్నగారి పంతంకోసం నేను దూరంగా వుండాల్సి వచ్చింది కాని మనసుమాత్రం మీదగ్గరే వుంది.' అన్నాడు బావ.

'సత్యం! నువ్వు ఆనాటికీ, ఈనాటికీ మాటకారివి.' అంది అమ్మ నిర్మలప్రవాహంలా నవ్వుతూ.

'ఈ అమ్మాయెవరు? రజనేనా? ఎంతగా ఎదిగింది! అప్పుడు చిన్నపిల్ల - వేలెడంత వుండేది. అసలు గుర్తుపట్టలేకపోయాను. మొదట్లో ఏ పొరుగింటి అమ్మాయో అనుకున్నాను. ఏం చదువుతోంది?'

సత్యం అలా ప్రశ్నలు వేస్తాడనుకుంది రజని - కాని అతని దృష్టిమాత్రం సరళరేఖలో సాగిపోయింది. రజని ఎవరో కొత్త మేష్టర్ని చూస్తున్న కళ్ళతో అతనివంక చూసింది. మనిషి బాగా పొడగరి-కంఠంలో కాఠిన్యం - ముఖంలో ఆకర్షణవున్నా ఆ ఫ్రెంచి కటింగు మీసం సగాన్ని మింగేసింది.

హాల్లో కూర్చుని బూట్లు విప్పుకుంటున్నాడు. రజని కుర్చీకి దగ్గరగా నిలబడింది. తననేమైనా తప్పకుండా అడుగుతాడు. అతను ఏవైనా అడిగితే చప్పున చెప్పేందుకు తను నేర్చిన రెండు మూడు ఇంగ్లీషు పద్యాలు కూడా వల్లె వేసుకుంది. మాలతి కాఫీ గ్లాసుతో ప్రత్యక్షమైంది.

'ఎవరు? మాలతేనా? ఎంతగా ఎదిగింది! అప్పుడు చిన్నపిల్ల! నిజంగా గుర్తుపట్టలేకపోయాను. చిన్న రుబ్బురోలు పొత్రంలా వుండేది. ఎంత అల్లరి చేసేదో! ఎంతలో ఎంత మార్పు!'

ఆ మాటతో సిగ్గుపడి భూమిలో అణువులు లెక్కపెట్టింది. రజని కళ్ళు భగభగ మండి [illegible]! (రుజువు దొరక్కపోయినా నమ్మొచ్చు.)

సత్యం కాఫీ తాగుతూ ఏవేవో చెబుతున్నాడు. అతన్ని అసిస్టెంటు ఇంజనీరుగా ఈ వూళ్లో వేశారుట అయిదువందలు జీతం- ఐదారేళ్ళలో ఇంజనీరైపోతాడట.

'అవును సత్యం! ఒకనాడు కాకపోయినా ఒకనాడైనా నువ్వు వస్తావని మాకు తెలుసు. నిష్కారణంగా బయలుదేరిన తగవులు ఎంతో కాలం నిలిచివుండవు. మీ నాన్న మా వారికి పది పేజీల వుత్తరం రాసి క్షమించమన్నారు. రెండు నెల్లో వస్తానన్నారు మాకలాంటి పట్టింపులు లేవు...'

'అక్కయ్యా! తొమ్మిదిన్నరైంది!' అంది రజని మూడుసార్లు - కాని ఎవరూ వినిపించుకోలేదు. గట్టిగా నిట్టూర్చింది. ఏదో సినిమాపాట కొంచెం గట్టిగానే పాడింది. రెండుసార్లు అటూ యిటూ తిరిగింది. గేదె చెవిలో వేదం పఠించినట్లు అంతా నిష్ప్రయోజనం-ముఖ్యంగా ఆ సత్యం అటునుంచి ఇటు తిరగలా.

కాఫీ తాగి స్నానానికి లేచాడు. అతని కాళ్ళు జారవిడుచుకోకుండా సబ్బుపెట్టె అందించింది. వంటింటిదాకా వెంబడించింది.

'ఎవరీ గోత్రతోక? ... వెనకటి నక్షత్రకుడు ఇలాగే పట్టుకుని వదల్లేదట.' అన్నాడు రజనివంక చూస్తూ-ఏదో హాస్యం వొలకబోద్దామన్న అభిప్రాయం అతనిది.

'అది గోత్రతోకేం ఖర్మ? బంగాళాదుంప! పబల్ ఇడ్లీ! గుమ్మడికాయ!' అంటూ మాలతి చప్పట్లు చరిచింది. ఒక్కసారి హాసాన్ని చీల్చుకుని కలుక్కుమన్న నవ్వులదండ సత్యం మెడలో పడింది. అతనూ నవ్వాడు.

ఇతరులకపకారం కలుగుతుందని తెలిసి కూడా చేసే పనుల్లో స్వార్థం వుంటుంది. ఈ వర్తమాన వ్యక్తి హృదయంలో స్వార్థపు చింతలున్నా, అవి ఇతరులకు హాని కలిగిస్తాయని తెలియదు అంటే కీడు కలిగించదని కాదు. మాటలు, చేష్టలు-వీటి ఫలితాన్ని, లేక పరావర్తనను వూహించే శక్తి లేదు. మనసులో వుండే ఇతర శక్తులు నిద్రిస్తున్నప్పుడు ఈ శక్తికి బలం చేకూరవచ్చు. అంతే నిజానికి. రజన్ని ఏడిపించాలని మాలతికి లేదు. తనకూ సరదాగా మాట్లాడటం చేతనవునని సత్యానికి రుజువు చేయాలన్నదే ఆమె అభిప్రాయం. సత్యంకూడా అంతే-కాని రజని ఎంతగా బాధపడుతుందో ఎవరూ వూహించలేదు. అందుకవకాశం లేదుకూడా.

'నన్నేం ఆక్షేపించక్కర్లేదు ... మా స్కూల్లో మొన్న చూపించిన సినిమాలో హిట్లరూ మీలాగే వున్నాడు ... అందుచేత మిమ్మల్ని హిట్లరని పిలవొచ్చు-ఇంక అక్కయ్యకూ వున్నాయి పేర్లు. అవి...అవి.' అంటూ ఆగిపోయింది-రజనికి మాలతి మనసు కష్టపెట్టడం యిష్టం లేదు.

'గయ్యాళిముండ!' అంది అమ్మ ప్రేమతో.

'హిట్లరు మహామేధావి - ప్రపంచంలో మూడొంతులు జయించి అందర్నీ గడగడలాడించాడు. అతని నామధేయం నాకు దొరికినందుకు ఎంతో అదృష్టవంతుణ్ణి' అని తన వీపు తనే తట్టుకుని మెచ్చుకున్నాడు సత్యం.


# మీకు కావలసినవి

**జీవితరహస్యాలు :-** ఈ పుస్తకంలో మీ దాంపత్యజీవితాన్ని పరిపూర్ణ ఆనందమయం చేసుకోడానికి మీకు వెంటనే తెలుసుకోవలసిన అనేక గోప్యరహస్యాలున్నాయి. వెల రు. 3-50.

**యువతి :-** యువతులను గురించి మీరెప్పుడూ కని విని యెరుగని అనేక కుతూహల విషయాలున్నాయి. వెల రు. 3 50

**సంతానం :-** దాంపత్యజీవితాన్ని గడుపుతూ కూడా సంతాననిరోధానికి 22 సులభ మార్గాలు. వెల రు. 3-50.

**చేతిపనులు:-** మీకుపయోగించే అనేక ఆయుర్వేదమందులు, అనేక యితరసరుకులు స్వంతంగా చేసుకొనే మార్గాలు రు.3-50

**ఆత్మజ్ఞానము :-** శరీరానంతరం ఆత్మ [illegible], ఇదివరకెవ్వరికి తెలియనివి, పరిశోధకులు క్రొత్తగా కనుగొన్న అద్భుత విషయాలు. వెల రు. 2-50.

**ఉద్యోగదర్శిని :-** మనదేశంలో గల అన్నిరకాల ఉద్యోగాలు, వాటికి కావలసిన అర్హతలు, పొందేమార్గాలు. వెల రు. [illegible]

**విద్యాదర్శిని :-** మనదేశంలో చెప్పే 200 రకాల చదువులు, వాటివల్ల వచ్చే ఉద్యోగాలు, లాభాలు అవి చెప్పే చోట్లు మొదలయిన సర్వవిద్యావివరాలు వెల రు.5

పైనాటి రచన ఎ. ఎస్. మూర్తి M. A. డబ్బు ముందుగా పంపనవసరం లేదు పోస్టు ఖర్చులు ఉచితం. దేశసేవ ప్రచురణలు, ఏలూరు (ఆంధ్ర) ఉత్తరం వ్రాస్తే వి. పి. పోసుద్వారా మీయింటికిపంపబడును.

SWASTIK

## తెల్ల వెంట్రుకలుండవు

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము. మా సువాసన "విశ్వకళ్యాణ్ తైలం" అనేక వనమూలికలతో ఆయుర్వేదపద్ధతిలో తయారైనది. 50 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనమునిచ్చును ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపకశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును కొదిగా నెరసివుంటే ఒక సీసా రు. 5; 3 సీసాలు రు. 12. సగము నెరసివుంటే ఒకసీసా రు. 6; 3 సీసాలు రు. 16. పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. [illegible] 3 సీసాలు రు. [illegible] పనిచేయలేదని రుజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును. కోరినవారికి హామీ.

INDRA AYURVED BHAVAN,
(A. P.) P.O. Rajdhanwar (H. Bagh.)




రెమి హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోన్—41.72 మీటర్ల మీద సా॥ 6-30 నుండి 6-45 గంటలవరకు వినండి.


# సత్యంలో సత్యోదయం

రజని పుస్తకాలు తీసుకుని ఒక్క విసురుతో వీధిలోకొచ్చింది.

చిన్నపిల్లల మనసు అతి సున్నితమైంది. అయస్కాంతపు సూదిలాంటిది. మరో అయస్కాంతపు ఉత్తర దక్షిణ ధ్రువాల సహాయంతో దాన్ని ఆకర్షించవచ్చు-లేదా దూరంగా తరిమికొట్టొచ్చు. అంతే కాక అదో మట్టిముద్దలాంటిది. రజని ఆలోచిస్తూ నడుస్తోంది. ఆమెకు తీరని ఆశాభంగం - బావంటే అసహ్యం వేసింది. ఆమె వూహించింది వేరు- జరిగింది వేరు - తనతో ప్రేమగా మాట్లాడతాడని - తన హాబీ పుస్తకం - అందులో వున్న రకరకాల, రంగు రంగుల పువ్వులు - జంతువులు - మేడలు - పొట్టిమనుష్యులు - చూపిద్దామనుకుంది. ఇంగ్లీషు పద్యాలు అందరికంటే తనకే ఎక్కువొచ్చు- కాని సత్యం దృష్టిలో ఆ యింట్లో వున్న వ్యక్తులు ముగ్గురే - మాలతి - ఆమె తలిదండ్రులు.

రజని అతని దృష్టిరేఖనుండి బయట పడింది.

రజని నాలుగుసార్లు తల నిలువునా ఆడించింది.

'ఛీ!...ఈ బావ మంచివాడు కాడు. అతని మూలంగా అక్కయ్యకూడా నన్ను వేళాకోళం పట్టిస్తోంది.' అనుకుంది.

సరే! మనసులో రేగుతున్న భావాలకు, కాలానికి ఏమిటి సంబంధం?

ఎవరికి వారే, యమునాతీరే—స్వతంత్రం వచ్చింది.

స్కూలు ముగిసినట్టు గంటలు గణ గణ మనగానే రజని తిన్నగా మాలతి క్లాసు రూంకు వెళ్ళింది. ఆ గది బోసినోటితో నవ్వింది. క్లాసులో ఎవరూ లేరు. ఆశ్చర్యపోతూ ఫిఫ్త్‌ఫారం చదువుతూన్న ఓ అమ్మాయి నడిగింది.


'వాళ్ళకు ఆఖరు పీరియడు సెలవు - జాగ్రఫీ మేష్టారు రాలేదు,' అంది.

రజని తిన్నగా ఆడపిల్లల వెయిటింగ్ రూంకి దారితీసింది. అక్కడెవరో ఇద్దరు ముగ్గురమ్మాయి లున్నారు - అక్కయ్య మాత్రం లేదు. రజనిమీద ఎవరో ఐస్ వాటర్ కుమ్మరించినట్టుంది. అక్కయ్యెప్పుడూ ఒంటరిగా వెళ్ళదు. అలా వెళ్ళవలసి వచ్చినా తనతో చెప్పి మరీ కదిలేది. ఏదో ఆలోచిస్తూ నుదుటమీద పడుతున్న ముంగురుల్ని సరిచేసుకుంటూ వక్రరేఖలో నడుస్తోంది.

'పాపం!...అక్కయ్య తోడు లేదు!' అంది ఎదురింటి విశాల - ఈ విశాల తన వెనకాలే వస్తున్న సంగతి రజనికి తెలియదు.

'మీ అక్కయ్య రెండు పీరియడులు ముందుగానే వుడాయించింది. చివరి పీరి


## మీరు తెలుసుకోవడం మంచిది




దాంపత్య సుఖాలు అనుభవించుచుకూడ, ఆపరేషను మందులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోవడానికి, ప్రపంచంలో పెద్ద డాక్టర్లు కనిపెట్టిన నవీనమైన 21 మార్గాలు 'సంతానం' అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనపుడు గర్భంరాకుండా చేసే మార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా ఎక్కువ ఖర్చులేకుండా పెంచే మార్గాలు, అవసరమైన ఫోటోలు బొమ్మలతో సహా ఎ. ఎస్. మూర్తి, యం. ఏ. వారు 'సంతానం' అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వగ్రంథం మీరు చదివి తీరవలసిన పుస్తకం. వెల రు. 3-50. పోసు ఖర్చులు ఉచితం. మూర్తి & వినాయకం, 88, పీటర్సు రోడ్డు, మద్రాసు-14కు ఉత్తరం వ్రాస్తే మీకుకూడ ఒక పుస్తకం వి. పి. ద్వారా పంపబడును

యారో ఎలాగూ సెలవు – ఆ ముందు పీరియడ్లో తనకు విపరీతమైన తలనొప్పని, ఒక్క క్షణంకూడా క్లాసులో వుండలేనని మేష్టారితో మనవిచేసుకుని వెళ్ళిపోయింది.'

'అదా సంగతి!' అనుకుంది రజని – అయినా తనతో ఒమాట చెప్పిపోవచ్చుగా! ఏమో! ఒ మూల తలపగిలి పోతుంటే ఈ ఆలోచనలురావు – చిత్రం! అక్కయ్య కెప్పుడూ తలనెప్పిరాదు. ఆవేళ పెందలాడే లేచి వంగున నిద్ర చాలకపోవచ్చు – అదే కారణమై వుంటుంది. జ్వరంగూడా వుండాలి. రజని అడుగులు పరుగులెత్తాయి – వెనక ఎవరో మగపిల్లలు 'డబల్ ఇడ్లీ!... బొండాం!.. బొండాం!' అంటూ గోలచేస్తున్నారు. అదంతా తన్ను ఏడిపించటానికే – ప్చ్!–ఏం అనుకుని ఏం లాభం? అక్కయ్య వుంటే వెధవల్ని పట్టుకుని దులిపేది. 'ఇంగ్లీషు మేష్టారుతో చెబుతాను' అంటే చాలు – గుండె పగిలి అక్కడే చస్తారు. ఆ మాటలు తనూ అనగలదు. కాని త్వరగా వెళ్ళాలి. అక్కయ్య కెలావుందో ఏమో! వీళ్ళతో ముచ్చటపెట్టుకుంటే 'రోజస్ వార్' లా అంతు వుండదు.

ఇక్కడ ఒ విషయం చెప్పాలి. మన సత్య దృష్ట్యా అయితే నేం. వాతావరణం మూలంగా నైతే నేం అక్క చెల్లెళ్ళ మధ్య నిజమైన అనురాగం–ప్రేమ–ఉండటానికి ఆస్కారం లేదు. ఎప్పుడూ ఏదో ఒకదానికి పోటీపడుతూంటారు. తలిదండ్రులు నగలు, సామాన్యాలు – నిష్పక్షపాతంగా పంచి మనస్పర్థల్ని తగ్గించవచ్చు. కాని ప్రకృతి ప్రసాదించే సౌందర్యం మాటేమిటి? ఈ సత్యం చిన్నపిల్లకూడా కనిపిస్తుంది. కాని రజని సంగతి వేరు. ఆమెకు అక్కయ్య అంటే ప్రాణం – ఇంట్లో ఉన్నప్పుడు ఆమె వెంటే తిరుగుతుంది. ప్రపంచం బూడిదైనా అక్కయ్య నవ్వుతూవుంటే చాలు.

గూటమీద అమృతాంజనం రాసుకుని, కాళ్ళు చాపుకుని అక్కయ్య మంచంమీద పడుకుని మూలుగుతూ వుంటుందని రజని వూహించింది. ఇంట్లో అడుగుపెట్టగానే పకపకలు, కిసకిసలు చెవుల్లోంచి దూసుకుపోయాయి...రజనికి వళ్ళు మండింది. అక్కయ్య ఒమూల వంట్లో బాగాలేక బాధపడుతూంటే ఈ బావ చేస్తున్న గోలేమిటి? తినబోతూ రుచెందుకని హాల్లో అడుగుపెట్టింది. రజని నిప్పుత్రొక్కినట్టు ఎగిరి గంతులేసింది. ఆ మీసాల బావ కుర్చీలో కూర్చుని చేతులూ, కళ్ళూ భరతనాట్య భంగిమలో కదలిస్తూ ఏదో చెబుతూంటే అతనికొద్దదూరంలో చాపమీద కూర్చున్న మాలతి విరగబడి నవ్వుతోంది. రామాయణం తదేకదీక్షతో చదువుతున్న అమ్మ కూడా మధ్యమధ్య తన నవ్వు జతచేస్తోంది

'అక్కయ్యా! నీ తలనొప్పి అప్పుడే మాయమైందేం?' అంది రంగంలో ప్రవేశించిన రజని. ఆమె రాక సంతోషకరంగా ఎవరూ గుర్తించలేదు.

'ఎవరికే తలనొప్పి? నీ మొహంచూస్తుంటే అదేదో నీకే వచ్చినట్టుంది.' అంది అమ్మ.

'పాపం! ఆ పొడుగాటి జడను మోయలేక కావచ్చు!'

అది బావ రిమార్కు – రజని జడ పొడవు పదకొండు అంగుళాలకెక్కువుండదని అతని మాటల అడుగున దాక్కున్న భావం.

'నీకేం తెలియునమ్మా! అక్కయ్య మూడింటికే ఎందుకు బడి వదలింది?'

మాలతి ముఖంలో క్రమంగా నవ్వు మాయమై విషాదరేఖలు గజిబిజిగా అల్లుకోటం రజని గమనించలేకపోలేదు.

'ఎవరో ఇద్దరుముగ్గురు మేష్టర్లు రాలేదట' రజని విజయగర్వంతో ఫక్కుమంది.

'పాపం! ఈవిడ తొందరగా ఇంటికి రావాలని మేష్టరుగార్లంతా కూడబలుక్కుని ఒక్కుమ్మడిగా రావటం మానేశారు! అక్కయ్యోయ్! అసత్యము పలుకరాదు! తెలిసిందా?......అమ్మా! తన తల రెండు చెక్కలుగా పగిలిపోతోందని మేష్టారితో అబద్ధం చెప్పి, ఇంటికొచ్చేసింది. ఉండు రేపు లెక్కల మేష్టారితో చెప్తాను.' ఆ లెక్కల మేష్టారికి రజనంటే ఒ ప్రత్యేకానురాగం–మాలతిని హాపెల్-క్లాసులో మొహం మీదే ఆయన తిట్టిపోసాడు – అందుకని – ఈ నగ్న సత్యాలు తెలిసే రజని ఈ అస్త్రాన్ని వదిలింది

'అదికాదు అమ్మా!...' అంటూ మాలతి ఏదో చెప్పబోయింది.

విశాలంగా కనిపించి హఠాత్తుగా ముళ్ళ పొదల్లో మాయమైన కంకరరోడ్డులా ఆమె మాటలు ఆగిపోయాయి



'చిత్రం: తులసీ భాస్కరరావు, కాకినాడ.

'ఎవరూ? ఆరముగండేనా మీ లెక్కల మేష్టారు? వాడు నాకు చిన్నప్పట్నుంచి స్నేహితుడు. మధ్యాహ్నంకూడా కనిపించాడు. నేను చెప్తాలే భయపడకు' అని అభయమిచ్చాడు సత్యం.

'అదికాదు సత్యం! అబద్ధం ఎందుకు చెప్పాలి? అందులోనూ గురువుతో నా? ఇలా ఎన్నడూ అనలేదే!' అని మందలించింది అమ్మ.

పాపం మాలతికి చెబుదామనే వుంది. కాని ఎలా చెప్పటం? ఏమని చెప్పటం? మనోభావాల్ని క్రమపద్ధతిలో తార్కికంగా వివరించేందుకు కావలసిన భాష, వాస్తవికత వున్న కవిత ఆమెకు లేవు. కళ్ళతో చూసిన వస్తువును వర్ణించవచ్చు చెవుల్తో వినినపాటను తిరిగి పాడవచ్చు. కాని హృదయంతో చూసిన ఒ భావానికి ఆకృతి, పేరు, వయసు నిర్ణయించటంఎలా? ఆకాశానికీ, భూమికీ ఆశతో ముడివేయటంలాంటిదది. రెండు హృదయాలమధ్యవున్న అనురాగాన్ని, ఆకర్షణను ప్రేమను ఏకవి వర్ణించలేదు. ఏ గాయకుడూ గానం చెయ్యలేడు. ఏ చిత్రకారుడూ చక్కటి చిత్రరూపంలో ప్రదర్శించలేడు. అది కనిపిస్తూ చేతికందకుండా దూరంగా వుండే ఒ అపూర్వవస్తువు. దాన్ని మాలతి ఎలా వివరించగలుగుతుంది?

'నాకు తెలుసు. సత్యంగారి హాస్యం విని పకపక నవ్వటానికి' అంది రజని.

'ఒక్క దెబ్బేస్తాను' అంది వుడుకుమోత్తనంగా మాలతి.

'సత్యంగారేమిటే నీ మొహం! బావ అనలేవూ?' అని సరిదిద్దింది అమ్మ.

రజని మేడమీదకొచ్చింది.

తను పుస్తకాలూ, ఆటవస్తువులూ వుంచుకునే టేబిలుమీద ఏవేవో పెద్దపుస్తకాలు, యాష్ట్రేలు, డైరీలు వున్నాయి. తనకు సంబంధించిన ఏవస్తువూ లేదక్కడ. అక్కయ్య పుస్తకాలు, బట్టలు కూడా ఎక్కడో చెప్పకుండా ఎగిరిపోయాయి. స్టాండుమీద కోటు, పాంటు వున్నాయి. తెల్లగా చక్కగావున్న గోడమీద ఆ 'మీసాలరక్కసుడి' ఫోటోవుంది. రజని కుంపటిమీది అన్నంలా కుతకుతవుడికిపోతూ 'దభీదభీ' మని మేడదిగింది.

'నేను ఇంజనీర్నికనక చెప్తున్నాను. ఈ మేడమెట్లు అట్టేకాలం నిలిచేట్టులేవు' అన్నాడు సత్యం.

'అక్కయ్యా! నా టేబిలుమీద ఏవో బండపుస్తకాలు, [illegible]ముక్కలువున్నాయి. అవెవరివో నాకు తెలియదు. వెంటనే తీసికుపోతే మూటకట్టి వీధిలో గిరవాటేస్తాను.'

ఈ క్రింది జబ్బులతో

1. పోలియో, 2. కుష్ఠము. మెడ, నడుము, అంగములు, అర్ధ శరీరము, లేక నిండు శరీరమునందు పక్షవాతం గలవారు 3. హెమ్మరక్తపుపోటు, 4. మూగ, లేక నత్తి, 5. చెవుడు లేక సరిగా వినపడకుండుట, 6 గ్రుడ్డి, లేక మెల్ల, 7. మతిభ్రమ. బాధపడువారు మా డాక్టరు



కవిరాజ్ ఓంప్రకాశ్ ఎం.ఎ.; భిషగాచార్య, ధన్వంతరి, రిజిష్టర్డ్ ప్రాక్టీషనర్ ఢిల్లీ వారిని క్రిందిస్థలములలో సంప్రదించండి.

హైదరాబాద్: తాజ్ మహల్ హోటల్, కింగ్ కోటి రోడ్డు. 4-3-60 ఉ॥ 9 టు 12 మ॥ 1 టు 2 ఫోన్ : 5591

కర్నూలు: శ్రీ వెంకటేశ్వర హోటల్, పోస్టుఆఫీస్ రోడ్డు, 5-3-60 ఉ॥ 8 టు 12.

ధర్మవరం: ఆంజనేయ విలాస్, 6-3-60 ఉ॥ 8 టు 11.

బెంగుళూరు: మద్రాస్ వుడ్ లాండ్స్ హోటల్, 5, సంపంగి టేంక్ రోడ్డు, 7-3-60 ఉ॥ 8-12, మ॥ 1-2 ఫోన్ · 2161·

మైసూర్ ఇంద్రభవన్, ఎస్ వెంకటరోడ్డు 8-3-60 ఉ॥ 8 టు 11 ఫోన్ · 590·

మంగళూరు: జయా కేఫ్, బస్ స్టాండ్ (ఎదురుగా) 9-3-60 మ॥ 1 టు 4 ఫోన్ : 82·

మద్రాస్: వుడ్ లాండ్స్ హోటల్, 1/23 ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్, మైలాపూర్. 20-3-60 ఉ॥ 8 టు 12, మ॥ 1 టు 3.

తిరుపతి: కోయంబత్తూర్ లాడ్జ్, 21-3-60 ఉ॥ 9 టు 12, మ॥ 1 టు 2.

నెల్లూరు: నేషనల్ లాడ్జ్, బోర్డింగ్ & లాడ్జింగ్ 22-3-60 ఉ॥ 9 టు 12, మ॥ 1 టు 3. ఫోన్ · 3·

ఒంగోలు: కొచ్చిన్ కేఫ 23-3-60 ఉ॥ 8 టు 12, మ॥ 1 టు 2.

వరంగల్: ప్రిన్స్ హోటల్, 24-3-60 ఉ॥ 8 టు 12, మ॥ 1 టు 2.

సలహా రుసుము, చికిత్సఖర్చులు, ఇతర ముకాముల అడ్రెసు వివరాలకు వ్రాయండి.

**Aryavarta Polio Ashram**
Aryavarta Bhavan
79-E, Kirti Nagar, New Delhi-15.
ఫోన్ : 54344, 54564 తంతి : "Poliocure"
బ్రాంచి : 114-E, Kamala Nagar, Delhi
పై వ్యాధుల చికిత్సగూర్చి ఇంగ్లీషులో రచించిన సచిత్రగ్రంథం "Poliomyelitis & Ayurveda" వెల రు. 7-50; పోస్టేజి 90న. పై. దొరా: వైద్యసంపోట ఇంగ్లీషు లేక హిందీ.


# ★ సత్యంలో సత్యాగ్రహం ★

'ఏడిశావ్! నిప్పు అప్పుడే మొదలౌతుంది జాగ్రత్త! ఇవేళ్టినుండి మేడమీది గదిలో బావే వుంటాడు. నీపుస్తకాలు నాన్నగారి గదిలో వున్నాయి. ఇవేళ్టినుండి నువ్వక్కడే చదువుకోవాలి!' అని హుకుం జారీచేసింది అమ్మ. ఆమె ఆజ్ఞకు తిరుగులేదు. రజనికి భయంవేసింది. నాన్నగారు ఎదురుగా భూతంలా కూర్చుని పరీక్షగా చూస్తుంటే ఎలా చదవటం?...ఛీ!...ఇదంతా ఆ బావ మూలానే! ఆమెకతనిమీద కోపం రాలేదు. కాని అసహ్యం మాత్రం పెరిగింది.

* * *

రెండువారాలు గడిచాయి.

ఈ కొత్త కాలంలో రజనికి—సత్యానికి మధ్యవున్న అగాధం వ్యాపిస్తూనే వుంది. ప్రతి చిన్నమాటకు సంఘటనకు రజని చిన్నమెదడు కల్పించుకునే అర్థాలు ఆమెలో విపరీత భావాల్ని రేకోల్పాయి.

ఆ రాత్రి భోజనాలదగ్గర—

'దొండకాయకూర నాకొద్దు—' అనవి చింది రజని.

ఆయింట్లో అదెవరికి నచ్చదు. అందుకని పుష్కలంగా నికోమాటు కాని వండరు.

'తినకపోతే మానెయ్! మాకు అక్కర్లేదు' అంది అమ్మ.

'నాకిష్టం లేదని తెలిసికూడా ఎందుకీ కూర వండాలి?'

'ఇకముందు నీ యిష్టాయిష్టాలతో మాకు ప్రమేయం లేదు. బావకు ఆ కూరంటే ప్రాణం—అన్నంమానేసి ఆ కూర గంపెడు తినగలడట—' అని సమాధానమిచ్చింది మాలతి.

తొందమ్మదిరి పూసరవల్లైనట్లు ఈ బావ అధికారం భోజనాలదాకా వచ్చేసింది. ఎరుపు మొహం పెట్టి రెండుముక్కల మజ్జిగ పోయించుకుని నాలుగు మెతుకులు కొరికి వెళ్ళిపోయింది.

ఆ మర్నాడు సత్యం ఆఫీసునుండి టేప్ రికార్డర్ తీసుకువచ్చాడు. మాలతి సారంగలో ఏదో కీర్తన పాడింది. అమ్మ ప్రోత్సహిస్తే రజనికూడా రెండు పద్యాలు చదివింది. రికార్డింగ్ చేసి మళ్ళీ పాడించినప్పుడు అక్కయ్యపాటను ఆకాశందాకా పొగడేసిన సత్యం రజనివంతు వచ్చేసరికి ఆముదం తాగిన మొహం పెట్టాడు. చివరకు 'గాడిద ఓండ్రించినట్టుంది ఏం బాగాలేదు.' అన్నాడు. సత్యం ఆమెను వుడికించాలని అలా అన్నా రజని మరోలా అన్వయించుకుంది.

గవర్నమెంటు ఆఫీసులో పెండింగు పేపర్లలా ఈ సమస్యలిలా పెరుగుతుంటే మరో పరీక్ష ప్రశ్న ఎదురైంది. అక్కయ్య లెక్కల్లో కొంచెం మందమతి. అప్పుడప్పుడు ఈ లెక్కలవల్ల ప్రయోజనం ఏమీ లేదని ఆ సబ్జక్టును రద్దుచేయాలని తనతో నివేదించుకుంది. బావ ఎలాగూ ఇంజనీరు కనక ఆ కొరత తీర్చగలడని తీరిక వేళల్లో అక్కయ్యకు లెక్కలు చెప్పమంది అమ్మ. అనుకోకుండా ఈ ఉపకారం కొరికినందుకు అమితంగా పొంగిపోతూ రాత్రి ఎనిమిది—ఒక్కొక్కప్పుడు తొమ్మిది—గంటలదాకా ఆల్జీబ్రా—జామెట్రీ బోధించేవాడు. దాని ఫలితంగా రజనికి అక్కయ్యతో మాట్లాడే అవకాశం—ముఖ్యంగా చంద్రమండలం—టెలివిజను—సినిమాలు—రచనల గురించి చర్చించే అవకాశం—పూర్తిగా మూసుకుపోయింది—అంతేకాక, కుర్చీ శిఖరంమీద కూర్చున్నా లేదా నిలబడి వుంటే ఎన్నింటికి కలిసి పడుకుండా ఎక్కడా దొరుకున్నాడు? విఘ్నేశ్వరుడికి నాలుగు చేతులున్నాయి కనక రెండు కుడిచేతులుండాలి. ఏ చేత్తో అన్నం తింటాడు? ఇలాంటి ప్రశ్నలు తీరని సమస్యలుగా వుండిపోయాయి. పోనీ ఇంగ్లీషు-డ్రాగ్ అని గుర్తుచేసి ఇంగ్లీషు తొమ్మిదవుతుంది. ఆపైన సామంతం నుక్కలువిడిచాక సైన్సుబొమ్మలు, హాసరి నూర్ల పుస్తకాలు—తరువాత బావ ప్రవేశం—అక్కయ్యతో ఎప్పుడు మాట్లాడేది? ఒంటరిగా నాన్నగారి పర్యవేక్షణలో తను చదువుకోవాలి. ఛీ! అంతా తారుమారు!...

అంతటితో ఆగినా తృప్తిగా నిట్టూర్చేది... కాని అలా జరగలేదు.

అర్ధసంవత్సర పరీక్షలు పూర్తై ప్రోగ్రెసు రిపోర్టు చేతిలోపడింది. కంగారుగా లెక్కల మార్కులు చూసుకుంది. ముందు అనుకున్నదేకనక ఆశ్చర్యపడలేదు. ఏడవలేదు. 'నా కూ యాభైకి పదహారు - అంటే నూటికి సల్లభై! హమ్మయ్య! ప్యాసైపోయాను.' అంటూ నాట్యం చేసింది. రజనికూడా తనకు యాభైకి దొరికిన మార్కుల్ని రెండుతో గుణించి చూసుకుని వచ్చ్చేనుంది చందంతో గుణించినా ఆ మార్కులలాగే వుంటాయి.

ఈ విషయమై మాట్లాడుతూ క్లాసులో ఉపాధ్యాయిని ఇలా అంది: 'మన క్లాసులో ఇద్దరు ముగ్గురు విద్యార్థులకు నోడిగున్న లభ్యమయ్యాయి. అదృష్టవంతులు. అసలు సున్నరావటం, వస్తుమార్కులతో సమానం. ఇంతకంటే పేపరు దిద్దేమేష్టారు కొంచెమైనా

(53వ పేజీ చూడుడు)

# సత్యంలో సత్యోదయం

(38-వ పేజీ తరువాయి)

జాలి కలుగుతుంది. ఒకటో, అరో పొరేస్తారు అంతేకాని చూస్తూ చూస్తూ సున్నా చుట్టరు!' రజని ఆ మాటలు నమ్మదల్చుకోలేదు. ఆ సాయంత్రం నాన్నగారు ఇంట్లో అడుగు పెడుతూ 'మీ ప్రోగ్రెసురిపోర్టులు తీసుకు రండి' అన్నారు.

మాలతి రెండడుగుల్లో వెళ్ళి ఒకే అడుగులో తిరిగివచ్చింది.

నాన్నగారిముఖం వికసించింది.

'మాలావులే! అమ్మాయికి నూటికి ఎనభై అలా తెల్లబోతావేం?... అంతేలే! ఆశ్చర్యపడక తప్పదు. కిందటేడు ముప్ఫైఅయిదు మార్కులు రావటంగొప్ప-ఏమైనా సత్యం ఘటికుడు. వాడి బుర్ర గట్టిది.'

మాలతి సిగ్గుతో తలవంచుకుంది.

'అహహా అమ్మాయిగారికెంత సిగ్గో! ఆ చిలాలపేపర్లో కాపీ కొట్టటం సంగతి నాకు తెలియదని ఈవిడ నమ్మకంగామోలు!' అని స్వగతం పలుక్కుంది రజని.

'అక్కయ్యా! నువ్వంతగా సిగ్గుపడ్డానికి సత్యంగారికక్కడ లేరే!' అందిబహిరంగంగా.

'ఎవరు చెప్పారు ఈ రహస్యం గోప్రితోకగారు?' అంటూ సత్యంవచ్చాడు.

'ఏవిటి? లెక్కల్లో సున్నా! రజనీ! ఏవిటిది; సున్నా?—'

'అంత స్పష్టంగా, గుండ్రంగా రాసుంటే ఈ నాన్నగారికింకా అనుమానమెందుకు?' అని విసుక్కుంది రజని. నాన్నగారు ఒక్క నిమిషం 'దీర్ఘాలోచన' లోపడి ఒడ్డుకు చేరి తలనిలువునా ఆడించారు 'సరే! సత్యం! ఇవేళ్టినుండి దీన్నికూడా నీ శిష్యవర్గంలో చేర్చుకో, ఓ చిన్న విషయం! మా రజని మొండిఘటం! పెంకితనం చేస్తే నాతో ఫిర్యాదు చేయనక్కర్లేదు. నేరానికి తగశిక్ష నువ్వే విధించు. నీకీవిషయంలో సంపూర్ణ స్వాతంత్ర్యం' అనిసర్క్యులర్ జారీచేశారు. రజని గతుక్కుమంది. ఈ కొత్తశాసనాన్ని తను శిరసావహించజాలనని మొండికేద్దామనుకుంది కాని నాన్నగారు చండశాసనులు!...

ఆ రాత్రినుండే రజని సత్యం దగ్గర లెక్కలు చెప్పించుకోటం మొదలెట్టింది. కాబోతున్న పెళ్ళాం కనక మాలతిమీద ఓ ప్రత్యేకమైన అవ్యాజాభిమానముండేది. సరదాగా చెప్పేవాడు. రజనంటే అతనికి లక్ష్యం లేదు. ఏమాత్రం చిన్నతప్పు చేసినా మొటికాయల వర్షం కురిపించేవాడు. అంతేకాని, ఆ చిన్న గుండెలోవున్న సందేహాలను—ప్రశ్నల్ని—అభిప్రాయాలను—ఓపిగ్గా అర్థంచేసుకుని వివరించేశక్తి అతనికిలేదు. అతని చర్యలు ఓ విషమొక్కను స్వేచ్ఛగా పెరగనిచ్చాయి.

అక్కచెల్లెళ్ళ పుట్టినరోజులు కూడబలుక్కుని ఒకనాడేవచ్చాయి. రెండు రోజులు ముందు ఆఫీసుపనిమీద మద్రాసు వెడుతున్న సత్యానికి పుట్టినరోజు బహుమతులు తెచ్చే భారంకూడా వప్పగించబడింది. 'దానికో చీర—జాకెట్టుగుడ్డ—రజనికి మంచిపరికిణీ-జాకెట్టు' అంది అమ్మ. సత్యం సరేనని సంతోషంగా తలవూపాడు. అమ్మమాటలు అతని చెవిని పూర్తిగా పడ్డాయో లేదోనని రజని అనుమానం. రేపు పుట్టినరోజనగా సాయంత్రం బహుమతులతో తిరిగివచ్చాడు. పాకెట్టు విప్పి గులాబీరంగుచీర-ఎర్రటి పువ్వుల్లోనవ్వుతూన్న తెల్లటి సిల్కుజాకెట్టు-ఓ మంచి పెన్ను-పెరిస్ స్వీట్సు. మాలతి ఆనందాన్ని ఎలా దాచుకోవాలో తెలియక కంగారు పడింది.

'మరి రజనికి?' అడిగింది అమ్మ.

'రజనికూడా తెమ్మన్నావా?... నాకు తెలీదే!' అన్నాడు ఆశ్చర్యంతో.

ఇదంతా వింటున్న నాన్నగారు 'రజనీ! బావ పనితొందర్లో మర్చిపోయుంటాడు. నేను తీసుకొస్తాను' అని బజారుకు బయలుదేరారు.

'అతను తీసుకురాడని నాకు ముందే తెలుసు' అనుకుంది రజని. అలా ఎందుకు నిర్ణయించుకుందో ఆమెకే తెలియదు.

ఆవుదయం బావ ఎంతో వుత్సాహంగా (ఏనాడు లేనంతగా!) కనిపించాడు.

'మాలతీ! మెట్రోలో విక్టర్ మెచూర్ నటించిన చిత్రం వచ్చింది. ఎంత గొప్పగా వుంటుందో అందముంది ఆదిశేషులుకూడా వర్ణించలేడు. ఆదిశేషువచ్చే అవకాశం ఎలాగూ లేదు కనక చూసిఆనందించాలి. సాయంత్రం ఐదున్నరకు రెడీగావుండు.'

మాలతి రానన్నట్టు చూసింది. అవును మరి. పెళ్ళంటూ కానిదే ఎలా వెడుతుంది?

'నువ్వెందుకు జంకుతున్నావో నాకు తెలుసు. నువ్వంటే ఒంటరిగా రానక్కర్లేదు' అంటూ రజనివంక చూశాడు.

రజనిముఖంలో వెయ్యినవ్వులు.

'హమ్మయ్య! ఈ నాటికైనా తెలివొచ్చింది. 'మీ రజనికూడా వస్తుంది' అంటాడు' అనుకుంది.


'మీ నాన్నగారుకూడా వస్తున్నారు. ఆయనకు ముందే చెప్పాను.'

రజనిముఖంలో వెయ్యి...ఏమిటో, మీరే వూహించుకోండి.

బడికి బయలుదేరుతుంటే 'రజనీ! స్కూలు విడిచిపెట్టాక తిన్నగా ఇంటికివచ్చేయి. అక్కయ్యతో నువ్వూ సినిమాకు వెడుదువుగాని' అంది అమ్మ. రజని సగం మనసుతో తలవూపింది.

కాని, అనుకున్నట్టు అన్నీ జరిగితే జీవితం వుప్పులేనికూరలా చప్పగా వుంటుంది. ఏనాడూ లేనిది ఆనాడు రజని తెలుగు పద్యాలు వప్పజెప్పలేకపోయింది. ఆమెను మల్లే మరి నలుగురు మౌనవ్రతం సాధించారు.

"మీరందరూ సాయంత్రం స్కూలు విడిచిపెట్టాక ఈ నాలుగుపద్యాలూ ఒక్కొక్కటి పదిసార్లు రాసిచూపెట్టండి...మానీటరు కూడా వుంటాడు" అని శాసించారు మేష్టారు. పాపం, రజనిమాత్రం ఏంచేస్తుంది? స్కూలు అయిదింటికి విడిచిపెడతారు. ఎంత త్వరగా రాసినా అరగంటైనా పడుతుంది. అంటేఅయిదున్నర. ఇల్లు చేరుకునేసరికి మరో పావుగంట - ఈలోగా టక్కుటక్కుమని మాలతి సినిమాకు జారుకుంటుంది. తనకోసం వేచివుంటారు కనక! తెలుగుమేష్టారిమీద కొండంతకోపం వచ్చింది. కోరలూ, పెద్ద నోరూవుంటే నమిలి మింగేసేది. కాని మధ్యాహ్నం విశ్రాంతి సమయంలో రానీ డ్రామా అంటే ఆ తెలుగుమేష్టారి అరడజను మంది గూఢచారులు వైర్ లెస్‌కంటె ముందు పరిగెత్తుకెళ్ళి ఆరహస్యం వూదేస్తారు. స్కూలు విడిచాక మాలతి, రజనికక్కలిగిన కష్టాలకు బాధపడి సంతాపం తెలిపి తనదారిన

SEENU & CO., 28, THANDAVARAYA GRAMANI STREET, MADRAS 21.
GRAMS "ORCAS" (ESTD.1946) PHONE.55357
(ADVT. PERMITTED UNDER G O MS-NO.1121. HEALTH)

# ★ సత్యంలో సత్యోదయం ★

చిక్కిపోయింది. రజని ఎందుకు పళ్ళు పటపట కొరుక్కుందో మీకే తెలుసు.

ఇంటికొచ్చేసరికి అనుకున్నట్టు అయిదూ-పలభై. మాలతి కాలు కాలినపిల్లిలా అరుగు మీద అటూ ఇటూ తిరుగుతోంది.

"మా బాగా అయింది! పాపం! ఒక్కతే వుండాయిద్దా మనుకుంది."

రజని ముస్తాబై అరుగుమీద కొచ్చేసరికి ఆరైంది. బావ ఆఫీసు కారులో దిగాడు. రజని ఆశ్చర్యంగా చూసింది. నాన్నగారు కూడా వున్నారందులో.

"బయలుదేరు మాలతీ! ఇప్పటికే ఆలస్యమైంది."

అక్కయ్యకు ఐదడుగుల దూరంలో రజని వెంబడించింది, పిలవని పేరంటం.

"రజనీ! నువ్వు కూడా వస్తున్నావేమిటి? చంపావ్! నేను మూడు టిక్కెట్లే బుక్ చేశాను. పిక్చరు విడుదలై రెండు రోజులే అయింది. టిక్కెట్లు దొరకవు. సారీ!" అన్నాడు బావ.

"పోనిద్దూ! దానికి ఇంగ్లీషు సినిమా ఏం తెలిసేడుస్తుంది? రాతి బొమ్మలా కూర్చుంటుంది. మీరు వెళ్ళండి" అంది అమ్మ.

"నేనూ అదే అనబోతున్నా-" మాలతి మాటలు కారు వేగంలో కలిసిపోయాయి.

* * *

అగ్నిపర్వతం ఎల్లకాలం మౌనంగా వుండలేదు-ఓనాడు బ్రద్దలవుతుంది.

ఏవో బొమ్మలకు రంగులు వేసుకురావాలని డ్రాయింగు మేష్టారు రెండురోజుల క్రితమే చెప్పారు. ఎంత వెతికినా రంగుల పెట్టె దొరకలేదు. ఆ వేళ క్లాసులో చీవాట్లు- అందుకని సాయంత్రం వచ్చీరావటంతో పెట్టె కోసం గాలించసాగింది. నాన్నగారు నాలుగు రూపాయలు పెట్టి కొనిచ్చారు. పోయిందని ఆయనతో ఎలా చెప్పటం?

'అతని గదిలో వుంటుంది' అనుకుంది రజని. మేడమీదనుండి పుస్తకాలు అవీ తెచ్చినప్పుడు రంగుల పెట్టె తెచ్చినట్టు గుర్తులేదు. గబగబ వెళ్ళి సత్యం టేబిలుమీది పుస్తకాల్లో వెతికింది.

'ఎవరక్కడ? ఏం చేస్తున్నారు?' అంటూ అనుకోకుండా సత్యం వచ్చాడు. రజని ఏదో తప్పు చేసినట్టు హడలిపోయింది. కంగారుగా వెనక్కి తిరిగినది. చేయి తగిలి సిరాబుడ్డి తల్లకిందులై ప్రవాహంలా సిరా పాకింది. సత్యం టేబిలు దగ్గరకు వచ్చి చూశాడు. అతను కష్టపడి వేసిన ప్లాను సిరా పూసుకుంది. ఎంతో ఆలోచించి, లెక్కలు కట్టి, వారం రోజుల్లో ముగించగలిగాడు. రేపు చీఫ్ ఇంజినీరు చూస్తాడు కూడా. మళ్ళీ గీయటానికి వ్యవధి లేదు. అహంకారం చేతిలో కీలుబొమ్మై, ఆవేశంతో రజన్ని నాలుగు దెబ్బలు వేశాడు. రజని ఏడుపు దిగమింగుకుంది. ముఖమంతా ఎర్రబడి శరీరం చిన్నగా వణికింది.

'అసలు నిన్నిక్కడ కెవరు రమ్మన్నారు? ఎందుకొచ్చావ్?'

రజని సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయింది.

సత్యం కొద్దిగా ఆశ్చర్యపోయాడు. అంత గట్టిగా కొట్టినా ఏడవలేదు. ఆ తరువాత ఏమీ తోచక కూర్చుని, ఎవరికంట పడకుండా ఏడ్చి వుంటుందేమో - ఉద్రేకంలో చేసే పనికి మనుష్యులు బాధ్యులు కారు. అదో మహాప్రవాహం లాంటిది. మంచి - చెడు- కాలం - వెలుగు- చీకటి- అన్నింటిని సమానత్వంలోకి తీసుకువచ్చే శక్తి దానికుంది. సత్యం సిగ్గుపడ్డాడు. బాధపడ్డాడు. అంతర్యుద్ధం మొదలైంది. అసలు రజని తన గదికెందుకు రావాలి? సిరా ఎందుకొలక బోయాలి? ... చిన్నపిల్ల కేం తెలుస్తుంది? ఆమెకు నువ్వంటే భయమేమో! ఎదురెదురు వాదాల సారాంశం యిది——

ఆ రాత్రి భోజనాల దగ్గర రజని కనిపించలేదు.

'దానికి జ్వరం వచ్చింది.' అంది మాలతి.

సత్యానికి కర్థమైంది. నిజం చెబుదామనుకున్నాడు. కాని పిరికితనం నిజాన్ని దాచేసింది...

* * *

రజని కళ్ళు తెరిచే సరికి గడియారం పది కొండు కొట్టింది-

అమ్మ, నాన్న ఏదో మాట్లాడుకుంటున్నారు. మాలతి ఎప్పుడో నిద్రలో లీనమైంది. తను మేలుకున్నట్టు తెలిస్తే ఏమందో తాగమంటారన్న భయంతో కళ్ళు గట్టిగా మూసుకుంది. జ్వరంతో కళ్ళు పగిలిపోతోంది.

'నిన్న సత్యం నాన్న వుత్తరం రాశాడు. రెండురోజుల్లో వస్తానన్నాడు. దాని పరీక్షలు పూర్తికాగానే ముహూర్తం పెడదాం.'

అది నాన్నగారి కంఠస్వరం-

'ఎవరికీ పెళ్ళి? ఎవరూ రావటం?' అనుకుంది రజని-

'చిన్నప్పట్నుంచీ అనుకున్నదే గా!— సత్యం, మాలతి ఒకరికోసం ఒకరు పుట్టారని ...'

ఆ తరువాత అమ్మ ఏమందో రజనికి వినిపించలేదు.—ఛీ! ఈ బావకు అక్కయ్యనిస్తారట! ఇంకేమైనా వుందా? అతని సంగతి అక్కయ్యకు పూర్తిగా తెలియదు, పైకలా కనిపించినా లోపలంతా కపటమే! అక్కయ్య కేమీ కొనివ్వడు. చాలా గొడతాడు, ఎప్పుడూ సినిమాకు తీసికెళ్ళడు. అదంతా పెళ్ళయ్యే వరకే.

వివాహం దాని లక్ష్యాలు తెలియని రజని చిన్ని గుండెలో ఇలాంటి భావాలు అతి వేగంగా దొర్లిపోయాయి. అలాగే ఆలోచిస్తూ రాత్రి పన్నెండున్నర చేరుకుంది. నెమ్మదిగా అడుగులో అడుగులు వేసుకుంటూ హాల్లోకి వచ్చింది. గోడమీద కృష్ణుడి పటం వేలాడుతూంది. తియ్యతియ్యగా, ఆనందాన్ని పొదివి అలలుగా వదిలేస్తూ మురళి వూదుతున్నాడు. గోపికలు పారవశంతో, అనురాగపు పుంతల్లో నృత్యం చేస్తున్నారు. జీరోవాల్టు నీలంబల్బు సన్నగా వెలుగుతోంది. రజనికి గగుర్పాటు చెందింది. జ్వరతీవ్రత వల్ల కాదు, వివరించలేని విచిత్రానుభూతికి వశమై - రజని నమస్కరించింది.

'కృష్ణా! చూడు! అక్కయ్యను అతనికిచ్చి పెళ్ళి చేస్తారట. అక్కయ్యను తీసుకుపోతాడు. ఎన్నో బాధలు పడుతుంది. ఆ తరువాత అక్కయ్యను తల్చుకుని నేను ఏడుస్తూ కూర్చుంటాను. నువ్విలా చూస్తూ వూరుకోగలవా? అందుకని నువ్వా మీ పాల మనిషికి...'


రజని ఆగిపోయింది. ఏం కోరుకోవాలో ఆమె ముందుగా నిర్ణయించుకోలేదు. అవును. సత్యానికి ఎంత శిక్ష విధిస్తే బాగుంటుంది? చెయ్యో కాలో విరిచేస్తే? కళ్ళు పోయేట్టు చేస్తే? ... రజని ఒళ్ళు చేరుకుంది.

'పెద్ద జ్వరం వచ్చేటట్టు చేయి, ఆ పక్కింటి తాతగారికి మల్లే కాళ్ళూ, చేతులూ ఆడకుండా ఓమూల కూర్చోపెట్టు.'

మరుక్షణం రజనికి భయం వేసింది. ఏదో తప్పు చేసినట్టు భావన - దేవుడు దయామయుడే! ... కాని ఇలా కోరుకున్నందుకు కోపగించుకుంటాడేమో?... రజనికి రెండు గంటల దాకా నిద్దర రాలేదు. ఆ మర్నాడు ఉదయం ఆమె జ్వరం వచ్చిన దారి చూసుకుంది. నెమ్మదిగా వంటింట్లోకి వచ్చింది. అమ్మ మిరియాల కషాయం పెడుతోంది.

'అమ్మా! నాకిప్పు డేం లేదు. ఎందుకీ కషాయం?' అంది.


* కుమారి మాత్రలు *



బహిష్టు సమయంలో అనేక బాధలు పడే స్త్రీలకు బాధలన్నీ తొలగించును సాదా: రు. 3 స్పెషల్: రు. 5 అదన స్పెషల్: 8/- ఇంగ్లీసు నే వ్రాయండి.

P. DEEVEE & Co (M-1) CALCUTTA-40

'నిక్కాగులే - బాగను తలనొప్పి - కొద్దిగా జ్వరం. పొద్దున్నే మొదలు - అతనేమో యిదరేదాకా డాక్టరు వద్దంటున్నాడు' రజనికి గుండె ఆగినట్టయింది. అయితే దేవుడు తన ప్రార్థన విన్నాడన్నమాట! సత్యం ఓ మూలకూర్చుని కదల్లేక ఏదో పచ్చిగా అంటున్నట్టు వూహించుకుని కంపించిపోయింది. అయితేనేం? ఇప్పుడు తనేం చేయలేదు. తన ప్రార్థనను వాపసు చేసుకోటం సాధ్యం కాదు.

అయినా, అతనికి జ్వరం రావలసిందే!

ఒకటి, రెండు, మూడు...

అలా పదిరోజులు దొర్లిపోయాయి. సత్యం మంచం వదల్లేదు. డాక్టరు అన్ని పరీక్షలు ముగించి 'టైఫాయిడ్' అని స్థిరపరిచాడు. ఉత్తరంలో రాసినట్టు అతని తండ్రి కూడా చేరుకున్నాడు.

'చిన్నప్పట్నుంచీ ముక్కు చీదియెరగడు. దుక్కలాంటి శరీరం. వీడికీ జ్వరం ఎలా వచ్చిందో నాకు తెలియదు.' అన్నాడు సత్యం తండ్రి.

'నాకు తెలుసు. నాకు తెలుసు' అనుకుంది రజని.

కాని రజని వూహించని మరోనిజం ఎదురుపడింది.

మాలతి సత్యాన్ని ప్రేమించిందన్న విషయం. వేళకు అన్నం తినదు. తిన్నగా తలదువ్వుకోదు. దిగులుగా వుంటుంది. క్లాసు పుస్తకాలు అసలు చదవదు. అమ్మ, నాన్న కూడా ఆమెను నిర్బంధించలేరు. అక్కడే రజనికేం అర్థంకాలేదు. రజని చంద్రమండలం విషయం కదిపి చూసింది కాని సమాధానం రాలేదు.

రజనికి అక్కయ్యంటే ప్రాణమని ముందే చెప్పాను. అనురాగమనే పువ్వును ఎండ వానల కంటపడకుండా గుండెలో పదిలంగా దాచుకుంది. దాన్ని బలవంతాన లాక్కుని నలిపి వేయాలని కాలం ప్రయత్నిస్తోంది.

ఆరాత్రి సత్యం వళ్లు తెలియకుండా ఏదో పలవరించసాగాడు.

అమ్మ కృష్ణుడిపటానికి నమస్కరించి 'నువ్వే కాపాడాలి తండ్రీ! మా యింటి కొచ్చాడు. మోసంచేసి అపఖ్యాతి తేను. అంతేకాదు-దాని మనసంతా వాడికే-' అంటోంది.

'అమ్మా! ఈ జ్వరం తగ్గదా?' అనడిగింది రజని భయంతో.

'ఎందుకుతగ్గదు? మరోవారంలో నయమవుతుంది.'

మాలతి ఏడుస్తోంది. సత్యం నాన్న బెంగతో అటూయిటూ పచార్లుచేస్తున్నాడు. ఇదంతా రజని సహించలేకపోయింది. ఈ రెండువారాలుగా ఆ ఇలంతా విషాదంలో మునిగివుంది.

'అమ్మా! అమ్మా!'

'ఎందుకే! చంపుకు తింటున్నావు!' అని విసుక్కుంది అమ్మ.

'జ్వరం పోయిందనుకో-ఆ తరువాత కాళ్లు, చేతులూ కదలకుండా పక్షవాతం వస్తుందా? అలావస్తే అక్కయ్యనిచ్చి...'

రజని చెంప ఛెళ్లుమంది. అమ్మ కోపంతో కంపించిపోతోంది.

'మళ్ళీ అలాంటి మాటలన్నావంటే పీకనులిమేస్తాను. తెలుసా? పక్కింటి తాతగారికి ఈ జ్వరం వచ్చాకే.'

అమ్మ ఆగిపోయింది.

రజనికళ్లు బెదరుగా నలుదిక్కులు పరికించాయి.

ఆరాత్రి రజని సరిగా నిద్రపోలేదు.

అన్ని పీడకలలు-బావరహస్యం తెలుసుకుని ఆమెను చావమోదినట్టు-అక్కయ్య బావకోసం నూతిలో వురికినట్టు- రజనికి తను చేసినపని పొరపాటని తెలిసిపోయింది. కాని రైలుప్లాటుఫారం వదిలాక పరుగులెత్తితే మాత్రం ఏంలాభం? పోనీ మళ్ళీ దేవుణ్ణి వేడుకుంటే? అమ్మో! కోపంతో తన్నే శిక్షిస్తాడు!

తప్పుచేసిన మనసు ప్రశాంతంగా వుండలేదు. రజనికేం చేయాలో తెలియలేదు. ఆలోచించి, ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చింది.

ఆ సాయంత్రం బెదరు బెదరుగా అమ్మ ముందు నిలబడింది.

'అమ్మా! ఓసంగతి చెప్తాను- ఏమీ అనవు కదా!'

అమ్మ తెల్లబోయింది. రజని ముఖం తెల్లకాగితంలావుంది.

'ఏం జరిగింది. చెప్పు.'

'మరి. మరి ...' అంటూ ఆగిపోయింది. మాలతి ఏదో చదవటానికి విఫలయత్నం చేస్తూ ఈ సంభాషణంతా వినటానికి యత్నిస్తోంది. రజని అమ్మచెవిలో అంతా చెప్పేసి శిక్షించమన్నట్టు నిలబడింది. అమ్మ పూర్తిగా విశ్వసించలేకపోయింది. చిన్నపిల్లలు అమాయకులని, మంచిచెడ్డలు తెలియవని మాత్రమే ఆమెకు తెలుసు. అహంకారం, ఆశా, ఈర్ష్య-అసహ్యం-ఈ భావాలు కలిగించే ఫలితాన్ని ఏ క్షణాని కాక్షణం అనుభవించి మర్చిపోతారనుకుంది కాని ఇలా హృదయంలో పదిలపర్చుకుంటారనుకోలేదు. మాలతి, రజని చెప్పిన రహస్యం తెలియక అయోమయంగా చూసింది.

అమ్మ గబగబ వెళ్ళి నాన్నగారితో చెప్పింది. నాన్నగారు తలనిలువునా ఆడించి 'బాలవాక్యం బ్రహ్మవాక్యం!...

ఇందులో నిజం వుండవచ్చు!' అన్నారు. కానిచిత్ర మేమిటంటే.

ఎవరూ రజనిని దండించలేదు. అందుక్కారణం వాళ్ళనే అడగాలి. ఒకవేళ వాళ్ళి నడిగినా 'ఏమో! మాకేం తెలుసు? అలా తోచింది మాకు.' అంటారేమో!

అమ్మ ఆజ్ఞానుసారం రజని పొరపాటుకు దేవుడిముందర క్షమాపణ చెప్పుకుంది.

* * *

మాలతి పరీక్షలు పూర్తయ్యాయి.

మేడమీద సత్యం రజనితో ఏవో కబుర్లు చెబుతున్నాడు. మధ్య మధ్య రజని పగలబడి నవ్వుతోంది.

నాన్నగారు చెప్పుకుపోయారు.

'చిన్నపిల్లల మనసు అతి సున్నితమైంది. దాన్ని మన ఇష్టం వచ్చినట్లు మార్చవచ్చు. మన ప్రేమకు పదింతల ప్రేమ నివ్వగలరు. ఎప్పుడూ వెంట తిరుగుతూ మనం కనపడక పోతే బెంగ పెట్టుకుంటారు. మనకోసం ఏ త్యాగానికైనా చేస్తారు. కాని నిర్లక్ష్యం చేస్తే అంతా తారుమారౌతుంది. ప్రతి చిన్న విషయానికి అపార్థాలు కల్పించుకుని అసహ్యించుకుంటారు. మొక్కగా వున్నప్పుడే తుంచివేయక పోతే చివరకు [illegible] బండ రాయవుతుంది. నువ్వు రజన్ని అచేతన వస్తువుగా చూశావు. దాని విపరీత పరిణామం చూశావా? ఇది నీకో గుణపాఠం. ఇకనైనా పిల్లల విషయంలో జాగ్రత. ఈ మాటు దాని పుట్టినరోజుకు మంచి బహుమతి తీసుకురా."

'మరో పుట్టినరోజుదాకా ఆగటమెందుకండి? మీ పెద్దమ్మాయి పెళ్ళి వస్తోందికదా! అప్పుడో బహుమతి ఇచ్చేస్తే సరిపోతుంది. అంతేనా రజనీ?' అన్నాడు మాలతికేసి చూస్తూ.

మాలతి ముసిముసి నవ్వులు నవ్వింది.

'ఆహా! అమ్మాయిగారి కెంత సిగ్గు! ఎంత సిగ్గు!' అంటూ రజని చప్పట్లు చరుస్తూ కోతిలా గెంతడం మొదలుపెట్టింది.

'ఆగ్రె తోక కోస్తా పీకేస్తాను' అంటూ మాలతి వెంటపడింది. ఏదో ఘనకార్యం చేసినట్టు గోడమీద కృష్ణుడు చిన్నగా నవ్వాడు. ★


## మిసెస్ ఎ.వి.యన్. కళాశాల

విశాఖపట్టణము

మిసెస్ ఎ. వి. యన్. కళాశాలా శతవార్షికోత్సవములు 1960 జూలైమాసములో జరుపుటకు నిశ్చయింపబడినది. పూర్వవిద్యార్థులందరును తమ చిరునామాలను కళాశాల ప్రిన్సిపాలు గారికి **28-2-60** లోగా పంప గోరుచున్నాను.

**పొండ్రంగి నరసింగరావు,**

ఉపాధ్యక్షుడు-పూర్వవిద్యార్థి సంఘము.

విశాఖపట్టణం. 8-2-60.